## ఎయిర్ పోర్ట్ భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకుంటా..


2లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## మహ్మద్ సిరాజ్‌ను సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి


2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 193 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 10 జూలై 2024




# రైతు రుణమాఫీ తర్వాతే.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్దాం: సీఎం రేవంత్‌రెడ్డి

## మహబూబ్‌నగర్‌లో వివిధ అభివృద్ధి పనులకు రేవంత్ శంకుస్థాపన

**మహబూబ్ నగర్,జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):**వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. మహబూబ్ నగర్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.


2లో

## ప్రభుత్వ బడులలో వెంటనే స్కావెంజర్లను నియమించాలి

# 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం: పతంజలి



**న్యూఢిల్లీ,జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ శాఖ తయారీ లైసెన్సులు సస్పెండ్ చేసిన 14 ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు పతంజలి ఆయుర్వేద కంపెనీ మంగళవారం సుప్రీంకోర్టుకు తెలియచేసింది. ఈ ఉత్పత్తులను ఉపసంహరించాలని 5,606 ఫ్రాంచైస్ స్టోర్లకు ఆదేశాలు జారీచేసినట్లు జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి పతంజలి ఆయుర్వేద కంపెనీ వివరించింది.ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను అన్ని రూపాలలో ఉపసంహరించాలని కూడా మీడియా సంస్థలను ఆదేశించినట్లు కంపెనీ విన్నవించింది. ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను ఉపసంహరించడానికి మీడియా సంస్థలు అంగీకరిస్తూ వాటిని ఉపసంహరించాయా వంటి వివరాలతో రెండు వారాలలో ఒకఅ ఫిడవిట్‌ను సమర్పించాలని పతంజలి ఆయుర్వేద కంపెనీని కోర్టు ఆదేశిస్తూ కేసు తదుపరి విచారణను జులై 30వ తేదీకి వాయిదా వేసింది.కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను, నవీన వైద్య విధానాలను కించపరుస్తూ పతంజలి ఆయుర్వేద కంపెనీ చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. పతంజలి ఆయర్వేద లమిటెడ్, దివ్య ఫార్మసీకి చెందిన 14 ఉత్పత్తుల తయారీ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాపార ప్రకటనల కేసులో యోగా గురు రాందేవ్, ఆయన అనుచరుడు బాలకృష్ణ, పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌పై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసుపై సుప్రీంకోర్టు మే 14న తన తీర్పును రిజర్వ్ చేసింది.



# జాబ్ క్యాలెండర్ ఎందుకు ప్రకటించలేదు: కెటిఆర్

**హైదరాబాద్,జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):**

పార్టీ ఫిరాయింపులు కాంగ్రెస్ ప్రారంభించిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ఆయారాం, గయారం సంస్కృతికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. మంగళవారం బిఆర్‌ఎస్ భవన్ నుంచి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మె ల్సీలను చేర్చుకుందని విమర్శించారు. గోవా, కర్ణాట కలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుం దని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు చేశారని, ఇప్పుడు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలోకి ఎలా చేర్చుకుం టున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ఎక్కువగా ప్రోత్సహిం చిందని, 2023 ఎన్నికల్లో కేవలం నాలుగు లక్షల ఓట్లతోనే అధికారం కోల్పోయామని కెటిఆర్ గుర్తు చేశారు. సిఎం, డిప్యూటీ సిఎం సంతకాలతో ఆరు గ్యారంటీల పత్రాన్ని తయారు చేశారని, ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఇప్పటివరకు ఎందుకు ప్రకటించలేదని కెటిఆర్ అడిగా రు. ప్రజలతో మాకు గ్యాప్ వచ్చిందని, మా వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్‌ఎస్ ఓడిపోవడం ప్రజల తప్పు అనడం మా తప్పే అవుతుం దన్నారు. టిఆర్‌ఎస్ ను బిఆర్‌ఎస్ గా మార్చడంతోనే ఓడిపోయామనడానికి కారణాలు కనిపించడంలేదన్నారు.

## నీట్-యుజి లీక్ కేసు: పాట్నాకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు అరెస్టు


2లో

# సాగునీటి ప్రాజెక్టులపై కేంద్రానికి సుప్రీం కీలక ఆదేశాలు



**హైదరాబాద్,జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని సాగు నీటి ప్రాజెక్టులను కెఆర్‌ఎంబి పరిధిలోకి తీసుకొచ్చే అంశంపై ఆగస్టు 20లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనుమతులు లేకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాలను విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అవసరాలకు వాడేస్తున్నారంటూ ఏపి ప్రభుత్వం గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది.ప్రాజెక్టులను కెఆర్‌ఎంబి పరిధిలోకి తేవాలని ఏపి సర్కార్ కోరుతుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు నిరాకరిస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీకి కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని అదనపు సొలిసిటర్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కేంద్రం నుంచి తగిన సూచనలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 20కి వాయిదా వేసింది.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

**హైదరాబాద్,జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):**బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. కల్యాణ మహోత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రభుత్వం తరపున మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని 27 చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మీ, రాజకీయ నేతలు దర్శించుకున్నారు. పొన్నం దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. పొన్నానికి స్వాగతం పలికే సమయ ంలో స్వల్పంగా తోపులాట జరిగింది. దీంతో ప్రొటో కాల్ పా టించకపోవడంతో పొన్నం అలకబూనారు. కలెక్టర్ అనుదీ ప్‌కు పొన్నం ప్రభాకర్ ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు.



# ఎయిర్ పోర్ట్ భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకుంటా..

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**సంగెం, జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.పరకాల నియోజకవర్గం పరిధిలోని ఖిలా వరంగల్ సంగెం మండలం గుంటూరుపల్లి,గాడేపల్లిలో మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులతో మంగళవారం ఎయిర్ పోర్ట్ నిర్మాణ ఆవరణలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.తొలిదశలో విమానాల రాకపోకలకు వీలుగా భూమిని సేకరించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు,ఆయా గ్రామాల రైతులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.వ్యవసాయ రంగం పైన ఆధారపడి ఉన్న మధ్యతరగతి కుటుంబాలు మావని రైతులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దృష్టికి తీసుకవచ్చారు.భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం ప్రకటించిన భూముల విలువ తక్కువగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో,రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.గాడేపల్లిలో సుమారు 12 మంది ఇండ్లు కోల్పోతుండడంతో వారి ఇండ్లను సందర్శించి ఇంటి యజమానులకు తగు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.భూములు కోల్పోతున్న అన్నదాతలు వరంగల్ పట్టణానికి చేరువలోనే ఉన్న గుంటూరుపల్లికి అతి సమీపంలోనే రహదారి పోయే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.ఈ సమావేశంలో తహశీల్దార్ నాగేశ్వర్ రావు,కార్పొరేటర్ గద్దె బాబు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,మండల కనపర్తి,గుంటూరుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సదిరం చంద్రమౌళి,కందిమల్ల శ్రీకాంత్,17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్(సాల్మన్),పసునూరి శ్రవణ్ కుమార్,పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్,నాయకులు గుమ్మడి హరిబాబు,కందగట్ల నరహరి,దండ నరేష్,కొంగర భాస్కర్ రావు,గోపాలపు రాధాకృష్ణ,సదిరం సారంగం,సుమన్,కడిదెల రాజు,కట్టస్వామి,మందాడి లక్ష్మా రెడ్డి,పసునూరి భాస్కర్,చంటి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు,పాతూరి రామారావు,మన్నే బాబురావు, గాడేపల్లి, గుంటూరుపల్లి, నల్లకుంట,నక్కలపల్లి,బొల్లికుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మహ్మద్ సిరాజ్‌ను సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. టీ-20 వరల్డ్ కప్ గెలుచుకున్న అనంతరం హైదరాబా ద్‌కు చేరుకున్న సిరాజ్ మంగళవారం ఉదయం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. మహ్మద్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను చూపుతున్నాడు.అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడుగా పేరు సంపాదించుకున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో లేదా చుట్టుపక్కల ప్రాంతాల్లో అందుకు అనువైన స్థలాన్ని వెంటనే గుర్తిం చాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



# ప్రభుత్వ బడులలో వెంటనే స్కావెంజర్లను నియమించాలి

- రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పిఆర్టియు తెలంగాణ హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి




**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్రత లోపించి విద్యార్థులు వివిధ వ్యాధులకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కావున టాయిలెట్లు తరగతి గదులు ,పాఠశాల చుట్టూ వాతావరణన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే వెంటనే స్కావెంజర్లు నియమించాలని పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రావుల కార్ వెంకటేష్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాకాలంలో పాఠశాల ఆవరణలో వివిధ రకాలైనటువంటి గడ్డి పెరిగి పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉందని, విద్యార్థులకు ఎలాంటి హాని జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాల లో భాగంగా పాఠశాలలకు సున్నము వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో బోధన నిర్వహిస్తున్న గదులలో పైనుండి పెచ్చులు ఊడిపోవడమే కాకుండా ఫ్లోరింగు పూర్తిగా దెబ్బతిని ఉందని, అట్టివాటికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పత్రిక ముఖంగా తెలియజేశారు. అదే క్రమంలో రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ వాల్ తప్పకుండా ఉండాలని, దానివల్ల ప్రకృతి సంపద రక్షించబడి ఆహ్లాదకరమైన విద్యార్థుల యొక్క వ్యక్తిగత మానసిక ఆరోగ్యం పై వాతావరణము అనుకూల ప్రభావం చూపుతోందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి విద్య, వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నందుకు పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా శాఖ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో 6% నిధులు విద్యాభివృద్ధికి తప్పకుండా కేటాయించాలని కోరారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న, అన్ని విద్యా అర్హతలు కలిగిన సీనియర్ ఎస్జిటి ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదాను అప్ గ్రేడ్ చేయాలని లేనిచో వెంటనే పదివేల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేయాలని, రిటైర్మెంట్ అయిన ప్రతి నెల ఉపాధ్యాయుల ఖాళీలలో అర్హులైన వారికి ప్రమోషన్ ప్రక్రియ కల్పించాలని , కొత్త పి ఆర్ సి కి త్వరిత గతిన చర్యలు చేపట్టాలని, ఐదు పెండింగ్ డి .ఎ ల తో పాటు పెండింగ్ బకాయిలన్నింటినీ సత్వరమే పరిష్కరించాలని సవినయంగా మనవి చేశారు.

# వన మహోత్సవం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి





**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో పాటు, ధరణి దరఖాస్తులు, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఉద్యోగుల సాధారణ బదిలీలు తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. వర్షాలు ఒకింత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్నందున పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఇది ఎంతో అనుకూలమైన సమయమని సీఎస్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అనువైన స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కార్యోన్ముఖులను చేశారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయించాలని, ఆగస్టు నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం మొక్కలు నాటేలా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలన్నారు. ముఖ్యంగా అటవీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలు వనమహోత్సవం విజయవంతంలో క్రియాశీలకపాత్ర పోషించాలన్నారు. గ్రామాలను దత్తత తీసుకుని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వివిధ వర్గాల వారిలో స్ఫూర్తిని పెంపొందించాలని కలెక్టర్లకు సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, సంపద వనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దాలని అన్నారు. నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అవసరమైన ప్రదేశాలకు చేరవేస్తూ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కాగా, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా అమలు చేస్తూ, ప్రభుత్వ లక్ష్యం సిద్ధించేలా అంకితభావంతో కృషి చేయాలని సీఎస్ సూచించారు. ఇప్పటికే మహిళలను భాగస్వాములు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు చేపట్టడంతో పాటు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలను కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని గుర్తించారు. మహిళలు ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని, మరో నెల రోజుల్లోపు రెండవ జత స్కూల్ యూనిఫామ్ లను కూడా కుట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంటగది, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు, మురుగు జలాలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా, విషజ్వరాలు వంటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశాలు, ఎ.ఎన్.ఎంలు, ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే, ఉద్యోగుల సాధారణ బదిలీలను కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ ఈ నెల 20 వ తేదీ లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని సీ.ఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకటరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ గణేష్, జెడ్పి సీ.ఈ.ఓ విద్యాలత , డీఆర్డీఓ నాగ పద్మజ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే బంజారా సిత్ల భవాని పండుగ

- సీత్ల యాడి పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా నిలిచే పండుగా...
- సంగెం మండల బీజేపీ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సపావట్ మహేందర్ నాయక్



**సంగెం, జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రకృతి పూజించే పండుగ తెలుగు పండుగల్లో లేదని, ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుందని ఈ పండుగ పంట పొలాలు సాగు చేసే ప్రారంభంలో ప్రారంభం అవుతుందని సీత్లా పండుగను ఆషాడమాసంలో రెండవ మంగళవారం నాడు జరుపుతారని భారతీయ జనతా పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సపావట్ మహేందర్ నాయక్ అన్నారు.మంగళవారం రోజున మండలంలోని బిక్కోజి నాయక్ తండా గ్రామ పంచాయతీ శివారు సపావట్ తండాల్లో మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో సిత్లా పండుగను ఘనముగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ...గిరిజనులు జరుపుకునే సిత్లా భవాని పండుగ రోజును తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆషాడ మాసంలో రెండవ మంగళవారం నాడు జరుపుతారని ఇది ప్రతి సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితే అని బిజెపి ఎస్టీ సెల్ మహేందర్ నాయక్ అన్నారు.ఈ పండుగ గోర్ లంబాడీల మొదటి పండుగ అని బంజారా లంబాడీల పండుగలన్నీ ప్రకృతిలో ముడిపడి ప్రకృతిని ఆరాధింప చేసేవే అని అన్నారు.సీత్ల అమ్మ లంబాడి గిరిజన దేవత అని,ప్రభుత్వం సీత్ల పండుగను గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలి అని సమస్త ప్రాణకోటికి సీత్ల భవాని అనుగ్రహం కూడా లభిస్తుంది అని అన్నారు.తండాలో ఉన్న పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు పశుసంపద పెరగాలని దూళ్లకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలని అటవీ సంపద తరగకూడదని సీత్ల తల్లికి మొక్కులు తీర్చుకుంటారని అన్నారు.సీత్ల యాడి పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని ఇటువంటి ప్రకృతిని పూజించే పండుగ తెలుగు రాష్ట్ర పండుగల్లో లేదని ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుందని పంట పొలాలు సాగు చేసే ప్రారంభంలో ప్రారంభమవుతుందని ఆషాడ మాసంలో రెండవ మంగళవారం నాడు జరుపుతారని తెలిపారు.తండాలో ఏ కార్యం జరిగిన పెళ్లి పుట్టుకలు చావులు పండుగలు అయినా సామూహికంగా తండా పెద్దలే ఘనంగా జరిపిస్తారని పెళ్లి అయితే ఆ తండాలో ఉన్న ప్రతి ఒక్కరు కలిసిపోతారని ఇంటిల్లిపాది కలిసి భోజనం చేస్తారని ప్రతి మనిషి తంతులో పాల్గొనాల్సిందే అని అన్నారు.ఈ కార్యక్రమంలోపూజారి సపావట్ వెంకటేశ్వర్లు నాయక్,గ్రామస్తులు వీరన్న నాయక్,రమేష్ నాయక్,అనుము నాయక్,లఘుపతి నాయక్,బొందియా నాయక్,మోహన్ నాయక్,కీమా నాయక్,బద్రు నాయక్,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నీట్-యుజి లీక్ కేసు: పాట్నాకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు అరెస్టు




**న్యూఢిల్లీ,జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్-యుజి పేపర్ లీకేజీకి సంబంధించి సిబిఐ పాట్నాకు చెందిన అభ్యర్థితో సహా మరో ఇద్దరిని అరెస్టు చేసింది. దీంతో ఏజెన్సీ అరెస్టు చేసిన వారి సంఖ్య 11కి చేరుకుందని అధికారులు మంగళవారం తెలిపారు. నలందకు చెందిన నీట్-యుజి ఆశించిన సన్నీ, గయకు చెందిన మరో అభ్యర్థి రంజిత్ కుమార్ తండ్రిని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.బీహార్ నీట్-యుజి పేపర్ లీక్ కేసులో గుజరాత్‌లోని లాతూర్, గోధ్రాలలో అవకతవకలకు సంబంధించి ఒక్కొక్కరిని, సాధారణ కుట్రకు సంబంధించి డెహ్రాడూన్‌కు చెందిన ఒకరిని సిబిఐ ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.బీహార్ నీట్-యుజి పేపర్ లీక్ కేసులో గుజరాత్‌లోని లాతూర్ , గోధ్రాలలో అవకతవకలకు సంబంధించి ఒక్కొక్కరిని, సాధారణ కుట్రకు సంబంధించి డెహ్రాడూన్‌కు చెందిన ఒకరిని సిబిఐ ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.మెడికల్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన సిబిఐ ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. బీహార్‌లోని ఎఫ్ఐఆర్ పేపర్ లీకేజీకి సంబంధించినది కాగా, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్రలకు చెందిన మిగిలినవి అభ్యర్థులను మోసగించడం, మోసం చేయడంతో ముడిపడి ఉన్నాయి.ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్ మరియు ఇతర సంబంధిత కోర్సులలో ప్రవేశాల కోసం ఎన్ టిఎ ద్వారా నీట్ -యుజి నిర్వహిస్తారు. ఈ ఏడాది మే 5న విదేశాల్లో 14 సహా 571 నగరాల్లోని 4,750 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 23 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

# జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను, కేజీబీవీని, మోడల్ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి రఘునాథపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న ఉన్నతి, నూతన విద్యా విధానం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను, బోధన తీరును తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వ అందించే పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించవచ్చున్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఆయన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందజేయాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని, విద్యార్థులకు అందించే నీటి ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఆదేశించారు. విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఉపాధ్యాయులను హెచ్చరించారు. వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని, రోగులపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పీహెచ్‌సీలోని మందుల విభాగం, ఓపీ రిజిస్టర్, ల్యాబ్‌ను పరిశీలించి ఆసుపత్రిలో చేస్తున్న పరీక్షల గురించి ఆరా తీశారు. పాముకాటు, కుక్కకాటులకు అవసరమైన మందులు ఉన్నాయా లేదా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నా రు. ఆరోగ్య, వైద్యసిబ్బంది సరిగా మందులు ఇస్తున్నారా లేదా తదితర వివరాలు రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనరల్ వార్డ్ మరియు డెలివరీ వార్డు కలిపి ఉండడం వల్ల ఇన్ఫెక్షన్ లు సోకే ప్రమాదం ఉన్నందున సపరేట్ వార్డులు కేటాయించాలని ఆసుపత్రి సూపరిడెంట్ ను ఆదేశించారు. పలువురు వైద్య సిబ్బంది ఇతర పిహెచ్ సి లకు డిప్యూటేషన్ లో ఉన్నందున వారి డిప్యూటేషన్ వెంటనే క్యాన్సల్ చేయాలని డిఎంహెచ్ ఓ ను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నియంత్రణలో అప్రమత్తంగా వుంటూ ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యసిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లను పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేసారు. తరగతి గదులు, శౌచాలయాలు, మంచినీటి వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. వారికి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలలో ఆడపిల్లలకు ఇబ్బంది కలిగే విధంగా పోకిరిలు, ఆకతాయిలు అల్లర్లు చేయకుండా, అనైతిక చర్యలకు పాలకుండా నిరం తరం గస్తీ కాయలని, పాఠశాలాల పరిసరాల్లో అల్లరిమూకలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్ ఆర్ ఓ, ఎంపీ డి ఓ, సి ఐ లకు సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు, అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో, ఎంపీడివో, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదరం క్యాంప్ కొరకు మీ సేవలో దరఖాస్తుల ఆహ్వానం

**భూపాలపల్లి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**సదరం క్యాంపు కొరకు రెన్యువల్ దరఖాస్తులు, కొత్తగా దరఖాస్తు చేసుకొనే వారు మీ సేవ కార్యాలయములో దరఖాస్తు చేసుకొనవలెను. అట్టి మీ సేవ దరఖాస్తును మాత్రమే సదరం క్యాంపునకు అర్హత కలిగిన వాటిగా గుర్తించి సంబందిత డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడునని, ఈ క్రింది తేదీలో మీసేవా లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే సదరం క్యాంపు నిర్వహించబడును.క్యాంపు జరుగు తేదీఅంగ వైకాల్యాల రకాలు మొత్తం స్లాట్స్ ఫ్రెష్ రినివేల్ క్యాంపు జరుగుమండలాలుక్యాంపు జరుగు స్థలంజిల్లా ప్రభుత్వ ప్రదాన హాస్పిటల్ (100 పడకల), భూపాలపల్లిశారీరక (ఓహెచ్)50,30,20,224 (హెచ్ఐ)25,15,10, (ఎమ్ఐ, ఎమ్మార్) 25,15,10, చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, పలిమెల, మల్హర్ రావు భూపాలపల్లి, రేగొండ, ఘనపూర్, భూపాలపల్లి (మున్సిపాలిటీ) 12-07-2024 (శుక్రవారం) కంటిచూపు(వి ఐ) 25, 20, 5 పైన తెలిపిన తేదీలలో శారీరక (ఓహెచ్), వినికిడి (హెచ్ ఐ), కంటిచూపు (వీఐ) మరియు మానసిక(ఎమ్ఐ, ఎమ్మార్) క్యాంపులు నిర్వహించబడును. పై షెడ్యూల్ ప్రకారం స్లాట్ బుక్ చేసుకోని మెడికల్ రిపోర్ట్స్ బెరా(బిఈఆర్ఏ) సర్టిఫికేట్ ఈఎన్ టి, కోరి హాస్పిటల్ రిపోర్ట్స్ తో సదరం క్యాంపు కు హాజరు కావలెను. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొనుటకు ప్రచారము చేయవలసిందిగా ఆదేశించనైనది. క్యాంపు జరుగు తేదికి 2 రోజుల ముందు స్లాట్ లు ఇవ్వబడును.రిజెక్ట్ అయిన వారికి అర్హత లేదని, జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్, చైర్మన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి

- పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్
- కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలన
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలకు సంబంధించిన వంటగది, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే పనులు నాణ్యతగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు, అధ్యాపకులకు సూచించారు. వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి లోని మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను మహిళా సంఘం సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.కలెక్టర్ వెంట అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇంచార్జ్ డీఈవో చలపతి రావు, స్థానిక తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణా మజ్దూర్ నుండి ఐఎన్‌టియుసి (కాంగ్రెస్ అనుబంధ సంఘం)ఎస్ డబ్ల్యూయు యూనియన్‌లో చేరిక..





**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ వరంగల్ రీజియన్ 9 డిపో ల నుండి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో తెలంగాణామజ్దూర్ నుండి ఐ ఎన్ టి యు సి (కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎస్ డబ్ల్యూ సి యూనియన్ లో చేరిక మంగళవారం హన్మకొండ విశాల భవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఆర్టీసీ వరంగల్ రీజియన్ 9 డిపో ల నుండి సుమారు 100 మంది ఐ ఎన్ టి యు సి సెక్రెటరి జనరల్ హన్మంతు ముదిరాజ్, రీజియన్ నాయకులు ఈ.ఎస్. బాబు, జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులూ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎస్ డబ్ల్యూ యు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికీ ఖండువలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. టీఎంయూ నాయకులూ పది సంవత్సరాల నుండి కార్మికుల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసుకొని ఈ డబ్బుతో రియల్ ఎస్టేట్ దందాలు చేసుకున్నారు . ఏనాడు కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, టీఎంయూ నాయకుల చర్యలకు విసుగు చెంది ఆ యూనియన్ నుండి స్వచందంగా ఐ ఎన్ టి యు సి లో చేరడం జరిగింది. గత ప్రభుత్వంలో మరణించిన ఆర్ టిసి. కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవడం జరిగింది. నిరుద్యోగులకు ఆర్.టి.సి. లో గత 12 సంవత్సరాల నుండి పేరుకు పోయిన ఖాళీలను భారతి చేయుటకు 3056 ఉద్యోగాలకు అనుమతిని ఇచ్చి ఆర్.టిసి కార్మిక్కుల ఆర్థికపరమైన సమస్యలను దశల వారీగా పరిష్కరించుకొంటూ గత ప్రభుత్వం కార్మికులకు ల్చేసిన ఆర్థిక నష్టాన్ని పూడ్చడం కోసం కృషి చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఆర్.టి.సి. కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేరిన వారిలో ముఖ్య నాయకులూ బి. తిరుపతి, కే. శ్రీనివాస్, టి.ఎస్. కుమార్, బి. అనిల్ కుమార్, పి.డి. రెడ్డి, ఎస్.ఆర్. కుమార్, ఎస్.కే స్వామి, తో పాటు పలువురు యూనియన్ లో చేరారు.


# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి, జులై 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాల ల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి.విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభసించే విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకవిద్యఅందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వరంగల్ పట్టణంలోని కరిమాబాద్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలనుఅడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించి మౌళిక సదుపాయాల కల్పన పూర్తయిందని, ఇంకను మిగిలియున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకకరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి, జయ ప్రకాష్,ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# కలెక్టర్ సత్య శారదా దేవి, సిపి అంబర్ కిషోర్ ఝూను కలిసిన కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి





**హనుమకొండ ప్రతినిధి, జులై 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** కుడా చైర్మన్‌గా ఇనుగాల వెంకట్రాంరెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ను వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

# కుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఎస్సి సెల్ కో-ఆర్డినేటర్ మోసెస్ ఆనంద్ కుమార్ -బొడ్డు సునీత



**హనుమకొండ ప్రతినిధి, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటి (కుడా) చైర్మన్ గా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని, టీ పీసీసీ ఎస్సి సెల్ కో-ఆర్డినేటర్ అనంద్ కుమార్ -బొడ్డు సునీత హనుమకొండ లోని వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


# సుల్తానాబాద్ కోర్టు ఏజిపిగా ఆవుల లక్ష్మి రాజం..



**సుల్తానాబాద్, జూలై 9(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మీరా జంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరి ంచిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆవుల లక్ష్మీరాజం కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల లక్ష్మీరాజం నియామకం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

# కూడా చైర్మన్ ఇనగాలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్యాక్స్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్

**సంగెం, జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):**కూడా చైర్మన్ గా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రమాణ శ్రీకారం చేసిన సందర్భంగా మంగళవారం రోజున ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.కూడా చైర్మన్ ను కలిసిన వారిలో ఆత్మకూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,మాజీ సర్పంచ్లు నాగెల్లి సామెల్,బూర రాజేందర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర నాయకులు ఎండి గౌస్,ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి,తదితరులు ఉన్నారు.



# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో షబానా ముహమ్మద్



**కరీంనగర్ టౌన్, జులై 09(పిసి డబ్ల్యు న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షబానా మహమ్మద్ తన డివిజన్ పరిధిలో వర్షా కాలపు దృశ్య పలు వీధుల్లోగత కొన్ని నెలలుగా నిలువగా వున్న చేత్త, మరియు ప్లాస్టిక్ కవర్లను,మున్సిపాలిటీ సిబ్బంది సహాయముతో వీధులను శుభ్రపరచడం జరిగింది.

# ఒడ్నాల రాజునూ బండి సంజయ్ పరామర్శ



**గంగాధర, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని మధురానగర్లో గంగాధర మండలం ఉపాధ్యక్షులు వోడ్నాల రాజు గారి నాన్నగారు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది కావున వారి కుటుంబ సభ్యులను కేంద్ర హెూం సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పరామర్శించడం జరిగింది. మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభక్క చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మండల అధ్యక్షులు కోల అశోక్ జిల్లా చేనేత సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆకుల మనోహర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్ దేశెట్టి శ్రీనివాస్ మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

# కోమటి రెడ్డి నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



**కరీంనర్ టౌన్, జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ,బాధ్యతలు స్వీకరించడం జరిగింది, బాధ్యతలు స్వీకరించిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి తన కార్యాలయంలో కలుసుకుని షాలువతో హార్దిక శుభాకాంక్షలు తెలియ చేసిన, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ బారి, మరియు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.

# శ్రీ ప్రగతి కిడ్స్ ఆవరణంలో గ్రీన్ కలర్ డే వన మహెూత్సవం



**రామడుగు, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్రావుపేటశ్రీ ప్రగతి కిడ్స్ ఆవరణలో గ్రీన్ కలర్ డే వన మహెూత్సవం కార్యక్రమాన్నినిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కరెస్పాండెంట్ రాధాకృష్ణ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,భూమయ్య , ఇన్చార్జి మేడం సుమలత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.పిల్లలు చేసిన ఆకృతులు గ్రీన్ కలర్ ప్రాధాన్యత వివరించడం జరిగింది.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వనమహెూత్సవా న్ని ప్రారంభించారు. చెట్లు ప్రగతికి మెట్లు,మొక్కలు పర్యావరణలో కాలుష్య నివారణకుఎంతో దోహదపడతాయి. అని తెలియచేసారు.




# బండ లక్ష్మి ఎంపీటీసీకి నివాళులు



**జనగామ, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా జనగామ మండలం ఎల్లంల గ్రామ పంచాయతీ వద్ద ఎంపీటీసీ బండ లక్ష్మి చిత్రపటానికి పూలామాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యకరమానికి జంజాల అభిషేక్ జోషి అడ్వకేట్ అధ్యక్షత వహించగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇమ్మడి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని నివాళి అర్పించి బండ లక్ష్మి అకాల మరణం చెందడం చాల బాధాకరం అన్నారు. మంచి మనసున్న ప్రజాప్రతినిధిని కోల్పోవడం రెండు గ్రామాలకు తీరని లోటని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎల్లంల- సిద్దెంకి గ్రామాల ఎంపీటీసీ బండ లక్ష్మి 03.07.2024 రోజున ఆకస్మిక మరణంతో రెండు గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అత్యంత బాధాకరమైనటువంటి సంఘటన వల్ల రెండు గ్రామాలకు చెందిన ప్రజలందరు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు గ్రామాలకు గత ఐదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా ఉండి మంచి పేరు తెచ్చు కుంది. బండ లక్ష్మి ని కోల్పోవడం ఎంతో దుఃఖకరం..ఈ కార్యక్రమంలో ఎర్ర సుజాత మాజీ సర్పంచ్, ఎదునూరి ఎల్లమ్మ, బీరెల్లి తిరుపతి రెడ్డి, గాదేపాక దాసు, బిర్రు మల్లేష్, రాగుల వెంకటేష్, బక్క సురేష్, మామిడాల మధు, ఎర్ర కల్పన, గ్రామ పంచాయతీ కారోబార్ మామిడాల రమేష్, , సిబ్బంది బక్క యాదమ్మ, చీటకోడూరు యాదమ్మ, ఎర్ర ప్రేమ, గ్యార లక్ష్మి, బక్క నర్సింహులు, జడల అంజయ్య, మచ్చ బిక్షపతి జంజాల రాము,పాల్గొని నివాళి అర్పించి అంజలి ఘటించారు.

# 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత...

- పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్



**సుల్తానాబాద్,జూలై 09:(పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలో పలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఐతరాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు.సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని అన్నారు. యార్ల మల్లయ్యపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.


# ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఒకరోజు కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు



**తొర్రూరు ప్రతినిధి, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇట్టే సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కరోజు కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి నెల ఏదో ఒక తారీఖున కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని స్థానికులు పేర్కొన్నారు. మేడి విజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారికి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది కంటి పరీక్షలు నిర్వహించుకునేందుకు 45 మంది రావటం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అధ్యక్షుడు ఇట్టే సోమిరెడ్డి పేర్కొన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ముగ్గురినీ పరీక్షల నిమిత్తం హైదరాబాద్ పంపించడం జరుగుతుందని అన్నారు. పట్టణంలోని ప్రజలకే కాకుండా మారుమూల ప్రాంతం నుండి వచ్చిన వారికి కూడా ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎందరికో కంటి చూపును ప్రసాదిస్తున్నారని ఇంతటి మహత్తర కార్యాన్ని ప్రభుత్వ పదవి విరమణ ఉద్యోగులు చేపట్టడం అంటే మామూలు విషయం కాదని పరీక్షా కేంద్రానికి వచ్చిన వారందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాకుబ్ అలీ, కోశాధికారి విజయ్ కుమార్, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగాలు స్థానికులు పాల్గొన్నారు.

# కాంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి

**కురవి జూలై9:(పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ సెంటర్ లోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. ప్రతిరోజు సకాలంలో విధులకు వచ్చి వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రతి ఒక్కరిని అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కావాల్సిన సలహాలు, సూచనలు మరియు అందుబాటులో ఉన్న మందులను ఇవ్వాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. సబ్ సెంటర్ పరిధిలో ప్రతి గర్భవతిని తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కురవిలో కాని, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మహబూబాబాద్ లో కానీ తప్పకుండ కాన్పు చేయించాల్సిందిగా ఆదేశించారు, అలాగే క్షయ వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి వారికి సక్రమంగా మందులు అందించాల్సిందిగా , అనుమానితులను తెమడ పరీక్షకు పంపించాల్సిందిగా వివరించారు. సబ్ సెంటర్ పరిధిలో ఎంతమంది కుష్టు వ్యాధి వ్యక్తులు ఉన్నారని ఆరా తీసి వారికి సక్రమంగా ప్రతిరోజు మందులు మింగేలా చూడాల్సిన బాధ్యత మీదే అని వివరించారు. అదేవిధంగా పైలేరియా, మలేరియా కేసుల గురించి తెలుసుకొని సరైన చికిత్స అందించాలని వివరించారు.



# పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు

- గ్రామంలో విద్యార్థులు ఉన్న పాఠశాలకు రాని వైనం
- విద్యార్థుల విషయంలో వివరణ ఇచ్చిన మాజీ సర్పంచ్
- పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పండ్ల మొక్కలను నాటించిన మాజీ సర్పంచ్









**తొరూరు ప్రతినిధి, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం 500 మంది ఓటర్లు ఉన్న గిరిజన చండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు గత ప్రభుత్వంలో. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు లేక ప్రాథమిక పాఠశాలలో ఎన్నో మూత పడిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయులు ఉన్న వాటిని కూడా తిరిగి పాఠశాలలను ప్రారంభించే విధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పదిమంది విద్యార్థులకు ఒకటి ఇచ్చారు చొప్పున నియమించినప్పటికీ ఈ పాఠశాలలో మాత్రం ప్రభుత్వ లెక్కల ప్రకారం 15 మంది విద్యార్థులు ఉన్నట్లు సూచించారు. కానీ నేటి పరిస్థితి ఇక్కడ ఈ పాఠశాలలో ఐదు మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటం విశేషం. ఈ గిరిజన తండాలో విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాలకు రావడంలేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కొమ్మనపల్లి తండా మాజీ సర్పంచ్ పాండ్యా రమేష్ పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర్ స్వామి వివరణ కోరగా గ్రామంలో విద్యార్థులు ఉన్న మాట నిజమే అని అన్నారు. ఇక్కడి విద్యార్థులు మొత్తం 15 మంది ఉండగా అందులో పది మంది ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్నారని మిగతా ఐదు మాత్రమే ఈ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు వస్తున్నారని అన్నారు. మిగతా విద్యార్థులను కూడా స్థానిక పాఠశాలలోనేవిద్యను అభ్యసించే విధంగా ఏర్పాటు చేస్తానని అందుకు నెల రోజులు పట్టే అవకాశం ఉందని అన్నారు.

# 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



**తొర్రూరు ప్రతినిధి, జూలై 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ జరిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధరి సిద్దు మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం విద్యార్థులలో దేశభక్తిని పులిగోల్పి వారిని ఈ దేశాభివృద్ధికి పాటుపడే విధంగా జాతీయ పునర్ నిర్మాణం లక్ష్యంగా 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో స్థాపించిన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించిందని అన్నారు 70 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పట్ల కొట్లాడి అనేక విద్యార్థిఉద్యమాలను నిర్మించిన ఏబీవీపీ హాస్టల్లో దుస్థితిపై స్కాలర్షిప్ ఫీజులు ఉపాధ్యాయ ఉద్యోగ ఖాళీల భర్తీ వంటి సమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్ పెండ్యాల గణేష్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, శివాని, శిరీష, అనూష ,హారతి ,సరుత లతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్బితం జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- గౌరీ గుండాల వాటర్ ఫాల్ సందర్శించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి జిల్లా, జులై 09: (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి మండలం సబ్బితం గట్టు సింగారం గౌరీ గుండాల జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సబ్బితం గౌరీ గుండాల జలపాతాన్ని పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం సందర్శించారు. జలపాతాన్ని ప్రజలు సందర్శించేందుకు వెళ్ళడానికి రోడ్డు సదుపాయం, వాటర్ ఫాల్స్ వద్ద ఇతర సదుపాయాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్థానని హామీ ఇచ్చారు. జలపాత పరిసర ప్రాంతాల వద్ద చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. జలపాత ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమి, పర్యాటక కేంద్రం వరకు రహదారి విస్తరణకు అయ్యే ఖర్చుపై వెంటనే నివేదికలు సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జలపాతం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జలపాత పరిసర ప్రాంతంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రాంమూర్తి, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, సందనవేన రాజేందర్, మస్రత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, ఆరె సంతోష్, కలబోయిన మహేందర్, గంట రమేష్, ప్రదీప్, చంద శంకర్, చుంచు సదయ్య, పెద్దులు, గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, కొయ్యడ సతీష్, కొయ్యడ సారయ్య గౌడ్, శ్రీకాంత్, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీజన్లో వ్యాధులు సోకకుండా విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి: డాక్టర్ రాకేష్



**చిట్యాల, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని వెలుగు గురుకుల పాఠశాలలోని ఎస్సీ హాస్టల్ , మరియు బీసీ హాస్టల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు నిర్వహించినట్లు సబ్ సెంటర్ ఏఎన్ఎం సుమలత తెలిపారు. ఈ కార్యక్రమానికి సబ్ సెంటర్ డాక్టర్ రాకేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ. సీజనల్ వ్యాధులు ప్రబలకుండ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు వహించాలని, అన్నారు. 136 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. ఐదుగురి జ్వర పీడితులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపినట్లు డాక్టర్ రాకేష్, తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు గురుకుల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఎస్సీ హాస్టల్ బీసీ హాస్టల్ వార్డెన్లు వేణు సింగ్, సతీష్, పి హెచ్ ఎన్ సౌరిల్ల , సూపర్వైజర్ రాజేందర్, ఏఎన్ఎంలు జయలత, పద్మ,ఆశ వర్కర్ మానస, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్




**రామడుగు, జులై 9(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి,తహశీల్దార్ కు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల ను వెంటనే తీర్చాలని వారు కోరారు.రాష్ట్ర కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ఉచిత రేషన్ కార్డులు,రైతు భరోసాను, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ ప్రకటనలు వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు.లేని పక్షంలో ప్రజాలందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఉప్పు రామ్ కిషన్,తిరుమలపూర్ మాజీ Mptc మోడీ రవీందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,యువ మోర్చా మండల అధ్యక్షులు దూరుశెట్టి రమేష్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం బూత్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ ,జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్,మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కారు పాకాల అంజిబాబు, జాతరగొండ ఐలయ్య, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడి శెట్టిజయంత్, మండల యువ మోర్చా కోశాధికారిమారుకొండఅనిల్,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్ పాల్గొన్నారు.

# అంబరాన్నిఅంటిన మంత్రి సీతక్క జన్మదినోత్సవ సంబరాలు

- ప్రియతమ నాయకురాలి పుట్టిన రోజు సందర్భంగా గోవిందరావుపేటలో కార్యకర్తల ఆనందోత్సవాలు
- నిఖార్సైన నాయకురాలికి శుభాభినందనల వెల్లువ...
- కేకును కట్ చేసి మంత్రి సీతక్క గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ




**ములుగు జిల్లా, జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోనీ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క గారి జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ కేకును కట్ చేసి సీతక్క జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ ముందుగా మన ప్రియతమ నాయకురాలు మనందరి ఆడబిడ్డ అడవమ్మ ఒడిలో పెరిగిన అడివి బిడ్డ సీతక్క మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సీతక్క నిఖార్సైన నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకురాలు అని ఒక రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాకుండా మానవతా వాదిగా ప్రశ్నించే గొంతుకగా మారి ప్రజల ఇబ్బందులను తొలగించడంలో తనకి సాటి ఎవరు లేరని అన్నారు నిర్మలమైన నిష్కల్మషమైన మనసుతో ప్రజలందరి హృదయాలను చూరగొన్న నిరాడంబరి సీతక్క గారని సీతక్క ములుగు గడ్డ మీద ఉండడం నిజంగా మన అదృష్టం అని సీతక్క 2018 ఎన్నికల్లో గెలవగానే మనకు ములుగు జిల్లా వచ్చిందని సీతక్క పోరాట పటిమ వల్లనే మల్లంపల్లి మండలం అయింది అని సీతక్క నేడు చొరవ తీసుకుని మరీ ములుగు గ్రామాన్ని మున్సిపల్ చేసిందని సీతక్క ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని అన్నారు మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నెలలోపే ములుగు నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 3 కోట్ల చొప్పున 30 కోట్లతో అంతర్గత రోడ్లు వేయించిందని అత్యంత ప్రతిష్టాత్మక మేడారం జాతరను ఒంటిచేత్తో సమర్థవంతంగా నడిపించిందని అన్నారు ఎన్నో సేవా కార్యక్రమాలతో తన కీర్తి ప్రతిష్టలు ఖండాంతరాలు దాటించి ములుగు నియోజకవర్గాన్ని ప్రపంచం నలుమూలల తెలిపిన ఐరన్ లేడీ సీతక్కని అన్నారు వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజా క్షేత్రంలో ప్రజా నాయకురాలిగా ప్రజా సమస్యలు తొలగిస్తూ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

- పెరిగిన దొంగతనాలు.... ప్రయాణికులు నష్టపోతున్న ఆభరణాలు, సెల్ ఫోన్లు
- దాతలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం: వివరణ ఇచ్చిన డిఎం







**తొర్రూర్ ప్రతినిధి, జులై 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మహిళలకు బస్సులో టికెట్ లేకుండా ప్రయాణం అని ప్రకటించిన విషయం అందరికీ విధితమే. మహిళలకు ఉచిత ప్రయాణం అని ప్రకటించిన కొద్ది రోజుల వరకు బస్టాండ్లలో ఎలాంటి దొంగతనాలు జరగలేదు. వేసవికాలంలో పాఠశాలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో పెరిగిన రద్దీని ఆసరాగా చేసుకొని దొంగల ముఠాలు రెచ్చిపోయారు. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తోరూర్ బస్టాండ్ లో ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్ దొంగలు దొంగతనానికి రెచ్చిపోయారు. తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు లేకపోవడం ఇదే అదనుగా భావించి రద్దీగా ఉన్న సమయంలో రోజుకు అయిదు ,ఆరు సెల్ ఫోన్లు దొంగలించబడు తున్నాయని ప్రయాణికుల పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్టీసీ అధికారులకు తెలియపరచినప్పటికీ వారు పోలీసులకు సమాచారాన్ని అందించడమే తప్ప ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని అంటున్నారు. ఈ విషయంపై తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతిని వివరణ కోరగా రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలు జరిగే విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. బస్టాండ్ లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎవరైనా దాతలు ఉంటే ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారు.

# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీస్తే అద్భుతాలు సృష్టిస్తారు

- అల్ఫోర్స్ విద్యాసం స్థల అధినేత నరేందర్ రెడ్డి




**రామడుగు, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావు పేటలోని అల్ఫోర్స్ పాఠశాలలో హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత ఊట్కూరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు నిష్ణాతులైన అధ్యాపకు లతో విద్యాబోధనతోపాటు క్రీడరంగంలో కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం అన్నిరంగాల్లో విద్యార్థులు రాణిస్తు న్నారని తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందిన కెప్టెన్ వైస్ కెప్టెన్ లకు బ్యాడ్జెస్ అందజేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు..

# జాతి ఐకమత్యాన్ని చాటి చెప్పిన బంజారాలు

- తెలంగాణలో ఒకేరోజు సీత్లా పండుగ జరుపుకున్న గిరిజనులు
- రాష్ట్ర బంజారా ప్రజలందరికీ కృతజ్ఞతలు
- లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్





**మరిపెడ, జూలై 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ లంబాడి ఐక్యవేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతీ ఐక్యతను ఇంత గొప్పగా చాటి చెప్పినందుకు గాను, గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ ,ఆచార్య వ్యవహారాలు ,సంస్కృతి ,సాంప్రదాయాలకు అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే శీతల పండుగ సందర్భంలో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీక మాసం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల పండుగను జరుపుకోవడం. ఆనవాయితీ ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత ఐదు సంవత్సరాలుగా వివిధ గిరిజన సంఘాలు మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రచారకర్తలు ప్రచారం నిర్వహిస్తుంటే ఈ సంవత్సరంలో 90% గిరిజన బంజారా లు ఒకేరోజు శీతల నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. శీతల పండుగ విధానం పూర్వసు కార్తిలో మొదటి లేదా రెండో మంగళవారం జరుపుకునే ఈ పండుగను గిరిజన లంబాడా ఇండ్లలో కాకుండా తండా సమీపంలో ఒక ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు.ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎదురుగా లుంకీడియా విగ్రహం ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా శీతల పండుగను గిరిజనులు బంజారాలు ఎంతో పవిత్రంగా భావించి ఈ పండుగను నిర్వహిస్తారు ఎంతో భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు నృత్యాలు చేస్కుంటూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా 76వ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆవిర్భావ జాతీయ విద్యార్థి దినోత్సవం




**కరీంనగర్ టౌన్, జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 76 వ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం యస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్లో అఖిల భారత విద్యార్థి పరిషత్ తరపున ఘనంగా నిర్వహించడం జరిగింది, అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యదర్శి ప్రమాణ నందు గారు , పెద్దపల్లి అఖిల భారత విద్యార్థి పరిషత్(ఎ బి వి పి) విభాగం విష్ణు పటేల్ హాజరయ్యారు.

## ప్రమాదంలో ఉన్న విద్యుత్ స్తంభం

- విద్యుత్ స్తంభం వేస్తారు
- కనెక్షన్ ఇవ్వడం మరిచారు



**రామడుగు, జులై 9(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో వారసత్వం వద్ద గతంలో ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభం వంగిపోవడంతో అది ప్రమాదమని గుర్తించిన విద్యుత్ అధికారులు దాని పక్కనే మరో స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కానీ దానికి గత కొద్ది రోజులుగా కనెక్షన్ ఇవ్వడంలో అలసత్వం వహించడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాలి దుమారాల వర్షం నేపథ్యంలో స్తంభం విరిగిపడి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది కావున ఇప్పటికైనా నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇదే కాకుండా పలు గ్రామాలలో ప్రమాదంలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించాలని కోరుతున్నారు.

## గాన కోకిల అవార్డుకు గుమ్మడి జలపతి ఎంపిక



**రామడుగు, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గుండి గ్రామానికి చెందిన మల్టీ టాలెంటెడ్ కళాకారుడు గుమ్మడి జలపతి తెలంగాణ గాన కోకిల అవార్డుకు ఎంపిక అయ్యాడు. 12 నా కరీంనగర్ ప్రెస్ భవన్ లో అవార్డు అందజేస్తామని ఉత్తరతెలంగాణ పీపుల్స్ ము మెంటో సంస్థవ్యవస్థ స్థాపక అధ్యక్ష కార్యదర్శులు మేకల చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. గుమ్మడి జలపతి కి అవార్డు రావడం వల్ల పలువురు ప్రజాప్రతినిధులు కళాకారులు అభినందించారు.

## గుండిగోపాల్రావుపేట ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించిన గోపాల్రావుపేట తాజా మాజి సర్పంచ్ కర్రసత్య ప్రసన్న వెంకటరాం రెడ్డి

**రామడుగు, జూలై 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గుండి గోపాల్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గోపాల్ రావు పేట తాజా సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి సందర్శించిఆమెమాట్లాడుతూ మూడు స్టాఫ్ నర్సులు ఒక ల్యాబ్ టెక్నీషన్, ఒక డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నందున ఈ ట్రాన్సిఫర్ లో కేటాయించాలని ఈ విషయాన్ని చొప్పదండి శాసన సభ్యు లు మేడిపల్లి సత్యం గారిదృష్టికి కూడా తీసుకవెళతాం అదేవిధం గా మన శాసన సభ్యులు 30 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేయడానికి ప్రయత్నం చేయుచున్నారు ఈ ఆసుపత్రిలో 24 గంటలు అన్ని వసుతలు ఉన్నవి కాబట్టి నాలుగు మండలాల ప్రజలు వినియోగించుకోవాలని కోరుచున్నాము అనంత్రం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేరెళ్ల కవిత రాజుతో కలిసి ఆరోగ్య పరీక్షలు చేపించుకోవడం జరిగింది.





# రైతుల సమస్యలపై తహసిల్దార్‌కు బిజెపి నేతల వినతి

**పరకాల, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**బీజేపీ కిషన్ మోర్చా పరకాల మండల శాఖ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, డాక్టర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరబోయిన రవీందర్ యాదవ్ అధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పరకాల మండల రెవెన్యూ తహశీల్దార్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి నేరవేర్చాలని, ని కోరుతూ వినతి పత్రం ఇవ్వటం జరిగింది. రుణమాఫీ 2 లక్షలు,రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఏకారాకు ఖరీఫ్,రాభి కలుపుకొని అర్ధిక సహాయం కింద రూ.15000 అందించాలి. కౌలు రైతులకు రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12000 అమలు చేయాలన్నారు. బీజేపీ రాష్ట్రా పిలుపు మేరకు అమలు చేయకపోతే ప్రత్యక్ష కార్య చరణకు ధీగుతామని హెచ్చరించారు. పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి నిరంజన్, రూరల్ మండల అధ్యక్షులు ముస్కే దేవేంద్రర్, వీరాస్వామి, భగవన్‌రెడ్డి, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# సీపీ చేతుల మీదుగా 2,45,000 వేలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9(పిసిడబ్ల్యూ న్యూస్):** విశాఖ సిటీలోని మహారాణిపేట పోలీస్ స్టేషనులో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బ్రెయిన్ ట్యూమర్‌తో మృతి చెందిన మద్దు చెల్లాయమ్మకు, మానవతా దృక్పథంతో ఆమె యొక్క కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనే తలంపుతో ఆమె బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్స్ రూ.2,45,000/- నగదును డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ చేతులమీదుగా ఆమె కుటుంబసభ్యులకు అందజేయడం జరిగినది.ఆర్థిక సహాయం అందజేసి,తోటి బ్యాచ్ మేట్ కుటుంబానికితోడుగానిలిచినసిబ్బందికి సీపీ అభినందించారు.

# బాలుడు మృతి

**కరీంనగర్, జులై 9(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లోని అందుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న శ్రీ వాత్సవ్ అనుమానాస్పద మృతి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట చెందిన శ్రీ వాత్సవ్(12) ఒకటో తరగతి నుండి ఇక్కడే అంధుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి. తోటి విద్యార్థులు చెప్పిన కథనం ప్రకారం మధ్యాహ్న భోజనం కొరకు వెళ్లే ముందు టవల మెడకు చుట్టుకోవడంతో బిగిసుకున్న టవల ఆ సమయంలో రూములో ఎవరు లేకపోవడంతో మృతి చెంది. తోటి విద్యార్థి అక్కడికి వచ్చే టైంకు ఏదో వాసనతో వస్తుందని గమనించి వార్డెన్ కు తెలియపరచడంతో గదిలో కచ్చి చూడడంతో వేలాడుతున్న బాలుడిని ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన స్టాఫ్ రూమ్ లో లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే బాలుడు చనిపోయినట్లు బాలుడి మామ ముత్యంరంజిత మండి పడుతున్నారు. ముత్యం రంజిత్, బాలుడి మామ. ముప్పిరితోట. నర్మదా, అంధుల ప్రిన్సిపాల్, బైట్.. నాగుల కనకయ్య గౌడ్, బిసి సంఘాల నేత. న్యాయం చేయాలని కోరుతున్నారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికికొత్తపల్లిఎస్ఐ.సాంబమూర్తి సిఐ.ప్రదీప్ కుమార్ లు పరిశీలించారు.



# దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం నాడు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరంను దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మెన్, జీ డబ్ల్యు ఎం సి 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రేపటి మీ బంగారు భవిష్యత్తుకు మెరుగైన కంటి చూపు అవసరమని, పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లకు ఆడక్టు అవుతున్నారని, దీంతో పిల్లలకు కంటి చూపు పై ప్రభావం పడుతోందని, పిల్లలకు మొబైల్ దూరంగా ఉంచాలని సందర్భంగా వారన్నారు. అదేవిధంగా టీవీలకు అతుక్కపోకుండా ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఆటలను ఆడుకోవాలని సూచించారు. మీ కంటిచూపును కాపాడేందుకు ఈ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నాగపురి అశోక్, డివిజన్ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాజిరెడ్డి, యాదగిరి, ప్రవీణ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు రమేష్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుడా చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా మొక్కుతీర్చుకున్న నాయకుడు...





**కరీంనగర్, జులై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి సుడా చైర్మన్ పదవి రావాలని పదవి చేపట్టిన వెంటనే గోదాంగడ్డ ప్రసన్నాంజనేయ దేవాలయంలో నూటాఒక్క కొబ్బరి కాయలు కొడుతానని పదిహేనవ డివిజన్ అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్ మొక్కుకున్నాడు.నరేందర్ రెడ్డి సోమవారం సుడా చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా కొట్టె ప్రభాకర్ నూటాఒక్క కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్ యాదవ్,పున్న అనిల్,జ్యోతి రెడ్డి,శ్రవణ్ నాయక్,పొరండ్ల రమేష్,దన్న సింగ్,పెద్దిగారి తిరుపతి,గంగుల దిలీప్, ముల్కల కవిత,భరత్,కీర్తి కుమార్,యొన,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శీతల భవాని పండుగ



**మరిపెడ, జులై 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లోని చంద్య నాయక్ నగర్ ( రామవిలాస్ సందు) లో గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ ,ఆచార్య వ్యవహారాలు ,సంస్కృతి ,సాంప్రదాయాలకు అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే శీతల పండుగ సందర్భంలో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుంది ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీక మాసం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల పండుగను జరుపుకోవడం ఆనవాయితీ ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత ఐదు సంవత్సరాలుగా వివిధ గిరిజన సంఘాలు మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రచారకర్తలు ప్రచారం నిర్వహిస్తుంటే ఈ సంవత్సరంలో 90% గిరిజన బంజారా లు ఒకేరోజు శీతల నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. శీతల పండుగ విధానం పూర్వసు కార్తిలో మొదటి లేదా రెండో మంగళవారం జరుపుకునే ఈ పండుగను గిరిజన లంబాడా ఇండ్లలో కాకుండా తండా సమీపంలో ఒక ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు.ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎదురుగా లుంకీడియా విగ్రహం ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా శీతల పండుగను గిరిజనులు బంజారాలు ఎంతో పవిత్రంగా భావించి ఈ పండుగను నిర్వహిస్తారు ఎంతో భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు నృత్యాలు చేస్కుంటూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు . ఈ కార్యక్రమంలో గుగులోతు వాల్యా నాయక్ గుగులోతూ వాసు గుగులోత్ నామ నాయక్ మూడు కిషన్ నాయక్ బాణోతు లాల్య నాయక్ బాణోతూ సె్రాం గూగులోత్ రవి వెంకన్న భూక్యా భీమ గూగులోతు శ్రీకాంత్ ఇస్లావత్ సుధాకర్ సురేష్ అభి రాజేశ్వరి సునీత లాలి కామాలి అమ్మి భారతి ప్రమీల సరిత పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన కుటుంబానికి మనోధర్యాన్ని అందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి,జూలై 09:(పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దురదృష్టకరమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మంగళవారం రోజున ఉదయం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్ లో ప్రమాదవశాత్తు పడిపోయిన జాన్ వెస్లి (8) ని కరీంనగర్ లోని స్టార్ చెల్డరన్స్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్న ఆ చిన్నారిని ఆసుపత్రిలో పరామర్శించి కుటుంబానికి పది వేలు అందించి తదుపరి చికిత్స ఖర్చులన్నీ కూడా ప్రభుత్వమే భరిస్తుందని జాన్ వెస్లీ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఆసుపత్రిలో జరిగిన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసుకుంటామని ఆసుపత్రిలోని అధికారులు, సిబ్బంది ఎవరు కూడా అప్రమత్తంగా లేకున్నా, అజాగ్రత్తగా వ్యవహరించిన ఎవరిని ఉపేక్షించేది లేదని తెలియజేశారు.

# చల్లగారిగే కోడవటంచ గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనుల ప్రారంభం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామాల ప్రజలు



**చిట్యాల, జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొంతకాలంగా చల్లగరిగ నుంచి కోటంచ వెళ్లే రోడ్డు దెబ్బతిని ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవడంతో విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నిధులు వెచ్చించి రోడ్డు మంజూరుకు ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కాగా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు నిధులు మంజూరై పనులు ప్రారంభం కావడంతో చల్లగరిగ, కొడవటాంచ గ్రామస్తులతో పాటు మండల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాయకొమురు, యూత్ నాయకులు బొజ్జం వేణు, దేవేందర్, స్థానిక నాయకులు మేకల శ్రీనివాస్, ఆకుల సుధాకర్, మూల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల ఎస్సీ, ఎస్టీల బ్రతుకులు పెత్తందారి వ్యవస్థలో కనుమరుగవుతున్నాయి

● ఎస్ఐ శ్రీనివాస్ మరణానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ ● AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య



**చిట్యాల, జులై 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** అశ్వారావుపేట ఎస్ ఐ శ్రీనివాస్ ను కులం పేరుతో దూషించడమే కాకుండా అతని మరణానికి కారణమైన వారిపై Sc,St అట్రాసిటీ కేసు తో పాటు ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, తెలంగాణ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు దూడపాక సాంబయ్య లు డిమాండ్ చేశారు.జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ .. ప్రభుత్వాలు మారినా అధికారులు ప్రజాప్రతినిధులు మారినా దళిత బతుకులు మారడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా దళిత కులాల పై నిత్యం అనేక సంఘటనలు జరుగుతున్నాయి అని తెలిపారు . ఇటీవల అశ్వారావుపేట ఎస్ఐ శ్రీనివాస్ దళిత కులానికి చెందినాడని కులం పేరుతో దూషించడమే కాకుండా అతని మరణానికి కారణమైన వారిపై Sc,St, అట్రాసిటీ కేసు తో పాటు ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు.దళిత కులానికి చెందిన వారు చైతన్య వంతులై మానసిక ఒత్తిడికి లోనయితే నిజాయితీ గల ఎస్సీ ఎస్టీ ల బ్రతుకులు పెత్తందారీ వ్యవస్థలో కనుమరుగు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా 76వ అఖిల భారతీయ విద్యా పరిషత్ ఆవిర్భావ దినోత్సవం



**సుల్తానాబాద్,జూలై 09:(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జూనియర్ కలశాలలో ఘనంగా 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞాన శీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది అన్నారు.పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు కేవలం 5 మందితో మొదలైన జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం,శీలం,ఏకత పరిషత్ ప్రత్యేక అంటూ క్షణం క్షణం మా కణం కణం భారతమాతకే సమర్పణం అని, జనంలోని జ్యోతులం జాతికొరకు వెలుగుదాం అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు.అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం అని పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం,జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ రిషి,మెరుగు సిద్ధార్థ, వినయ్, నిశాంత్, సిద్ధార్థ, సంపత్‌లు పాల్గొన్నారు.


# కుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని వారి నివాసం నందు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, పోశల వెంకన్న, పల్లెపాటి రతన్ రావు, రుద్వేగ్ రెడ్డి, గడ్డం శివరాం ప్రసాద్, మధుగౌడ్, మరుపట్ల సాయికుమార్, కర్ర హరీష్ రెడ్డి, గడ్డం విష్ణు, చేవ్వ శివరామకృష, ముచ్చర్ల స్టాలిన్, ఎస్కే జావిద్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగెం తాజా మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరికి కుంటపల్లి గ్రామస్తుల ఘన సన్మానం...!

- కుంటపల్లి గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది.....
- పదవి ఉన్న లేకున్నా ప్రజా సేవలోనే ఉంటాం..!
- సంగెం మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి









**సంగెం, జూలై 09(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామ ప్రజలకు ఎప్పటికి ఎల్లప్పుడు రుణపడి ఉంటా నని తాజా మాజీ ఎంపిపి కందగట్ల కళావతి నరహరి అన్నారు. మంగళవారం రోజున మండలంలోని కుంటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు అందరూ కలిసి ఎంపీపీ కళావతి కీ ఆత్మీయ వేడుకొలు చేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కందగట్ల కళావతి మాట్లాడుతూ... ఐదేళ్లు ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాలు,మండల అభివృద్ధిలో భాగస్వాములం కావడం జీవితంలో నాకు మరిచిపోలేని సంతృప్తినిచ్చిందని అన్నారు.పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సేవలో ఉంటానని ఆమె అన్నారు.

### ప్రజా సేవకులకు పదవి విరమణ లేదు

ప్రజా ప్రతినిధులకు పదవి విరమణ లేదని,పదవి ఉన్న లేకున్నా నిత్యం ప్రజా సేవ చేయడమే నాయకుల లక్ష్యమని తహశీల్దారు రాజు కుమార్ అన్నారు.పదవులు ఉన్న లేకున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు గుండెల్లో పెట్టు కొని ఆదరిస్తారని అన్నారు.సంగెం మండలం కుంటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు అందరూ కలిసి ఎంపీపీ కళావతి కీ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మా గ్రామ ఎం పి టి సి గా గెలుపొంది,సంగెం ఎం పి పి గా ఎన్నికై ఐదేళ్లు మండల ప్రజలకు, మా గ్రామానికి ప్రజా సేవ చేస్తూ అలాంటి ఆపద వచ్చినా నేను ఉన్నానని అంటు భరోసా కల్పించిన కళావతి నరహరి దంపతులకు రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ఎం పి పి కళావతి మాట్లాడుతూ నా ఎన్నికకు కృషి చేసిన కుంటపల్లి గ్రామ నాయకులకు,ప్రజలకు రుణపడి ఉంటానని,అదే విధంగా నాకు ఐదేళ్ళు సహకరించిన నాతోటి ఎం పి టి సి లు నాకు ఏళ్ల వేల సహకారం అందించిన వారందరికీ రుణ పడి ఉంటానని ఆమెఅన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజు కుమార్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం. కిషన్,గ్రామ కార్యదర్శి మహ్మద్ వాజీద్,మాజీ సర్పంచులు కావటి వెంకటయ్య యాదవ్,ఎలుగోయ లింగయ్య,రౌతు నాగయ్య,మాజీ ఉపసర్పంచ్ దుడయ్య యాదవ్,మాజీ ఎంపిటీసీ కాగితాల జగన్నాథచారి,సొసైటీ డైరెక్టర్ గొపతి రాజు కుమార్ యాదవ్, నాయకులు బుసానీ మొగిలి,దానం స్వామి,జున్న దేవేందర్ యాదవ్,గుండాల మొగిలి,రౌతు నర్సయ్య,రౌతు రమేష్,చిర్ర మొగిలి,చిర్ర ఆనంద్,చిర్ర సునీల్,వార్డు సభ్యులు,గ్రామ వివో అధ్యక్షురాళ్లు సీసీ లు కృష్ణమూర్తి,కుమారస్వామి,సిఎ లు సువర్ణ,మాధవి,మహిళలు గ్రామస్తులు తదితరులు పోల్గొన్నారు.

---

# రైతులకు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వాలని కీసర మండల రెవిన్యూ కార్యాలయంలో వినతి పత్రం

- వెంటనే అమలు చేయాలి: కిసాన్ మోర్చా కీసర మండల అధ్యక్షులు అడ్రబోయిన నాగరాజు



**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 9(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా కీసర మండల రెవిన్యూ కార్యాలయం లో ఈ రోజు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ్ కీసర మండల అధ్యక్షుడు అబ్రబోయిన నాగరాజు ఆద్వర్యం లో రైతులకు రుణమాఫీ, రైతు బంధు ఇవలని అలాగే రైతూ బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం డిప్యుటీ రెవిన్యూ అధికారి సుధాకర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి తో కిసాన్ మోర్చ్ కీసర మండల అధ్యక్షుడు అబ్రబోయిన నాగరాజు మాట్లాడుతు రైతులకు 2 లక్షలు రుణమాఫీ, చేయాలని రైతు భరోసా ఇవ్వాలని రైతూకూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా యోజనపథకం అమలుపరుచాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు కృష్ణ యాదవ్ గారు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ చినంగిని సుధాకర్ గారు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు చెప్యాల రమేష్ రెడ్డి , మండల కార్యవర్గ సభ్యులు గోసుల శ్రీను వాస్, కృష్ణయాదవ్ ,కీసర మండలం లోని రైతులు పాల్గొన్నారు.

---

# అర్‌జికెలో ఆటో యూనియన్ నూతన జెండా ఆవిష్కరణ

- జెండాను ఆవిష్కరించిన ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారయ్య



**మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ మున్సిపాలిటీలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ మరియు డబుల్ బెడ్ రూమ్ ల గృహ సముదాయం లో ఆటో యూనియన్ నూతన జెండా ను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్స్ సమక్షంలో ఆటో యూనియన్ కాలాని లా అధ్యక్షులు భ్రమ్మం కొబ్బరి కాయ కొట్టగా ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారయ్య గారు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (ఆటో )నూతన జెండాను ఆవిష్కరించారు, అనంతరం యూనియన్ అధ్యక్షులు భ్రమ్మం అధ్యక్షన జరిగిన సభలో వక్తలు ప్రశాంగించారు, ఆటో డ్రైవర్లు శ్రీ, కుమార్ మరియు సీనియర్స్ మాట్లాడుతు గతంలో లాగ ఎక్కువ ప్రయాణికులను కాకుండా 8 నుండి 10 మంది వరకు సౌకర్యంగా తీసుకొని పోతున్నాము అన్నారు,కొత్త భాస్కర్ గౌడ్ మాట్లాడుతు ఆటో మీదనే కుటుంబ జీవనం గడుపే మీకు ఇబ్బదులు ఎదురైనవి ఐన దైర్యం తో ఉండాలి మి సమస్యలకు దారి దొరుకుతుంది మీకు మేము ఉన్నాము అన్నారు. టి అర్ ఎస్ శ్రీనివాస్ గారు మాట్లాడుతు రాజీవ్ గృహ కల్ప ఆటో యూనియన్ డ్రైవర్లు పడే ఇబ్బందుల గురించి రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుల కి తెలియచేస్తూ మీరు వారికి పై స్థాయిలో సహాయం చేయాలి మేము కూడ ఎల్లపుడు వారికీ అండగా ఉంటాము అని ఒక ఆటో ప్రమాదం గురించి గుర్తు చేసి పొరపాటు ఎటువైపుఐన అందరు నిరుపేదలు కాబట్టి చాలా జాగ్రత్త గా ఆటో నడుపాలి అన్నారు.కొత్త శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు ఆటో సర్వీస్ చాలా గొప్పది, బండ్లగూడ నుండి అర్ జి కె కు ఒకప్పుడు 5 రూపాయలు ఉండే ఇప్పుడు 15 రూపాయలు ఐనది రోడ్డు లేదు బూరుదలో కూడ ప్రయాణికును క్షేమంగా తీసుకు పోయే వారు అని అన్నారు. నాల్గవ వార్డ్ కౌన్సిలర్ శ్రీ మంగళపురి వెంకటేష్ మాట్లాడుతు ఆటో యూనియన్ నూతన జెండాను ఇంత గొప్పగా ఆవిష్కరణ చేసినందుకు యూనియన్ కు ధన్యవాదములు తెలుపుతు మనందరి కోరిక మి మీద ఆధారపడి ఉన్న కుటుంబాలు ఉన్నవి ఆటో నడిపే వారు జాగ్రత్త గా నడుపాలి ప్రజలను క్షేమంగా గమ్యం చేర్చాలి అది మి బాధ్యత ఏదైనా సమస్య ఉంటే మీకు యూనియన్ ఉన్నది అన్ని సమస్యలు పరిష్కారం ఐతవి అని అన్నారు. ముగింపు ఉపన్యాసం ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారయ్య జై తెలంగాణ నినాదంతో మొదలు పెడుతు ఈ ప్రాంతం లో ఆటో డ్రైవర్లు అదృష్టవంతులు ఎలాంటి ఇబ్బదులు వచ్చిన ప్రయాణికులకు కావాల్సింది సరైన సమయంలో సురక్షితమైన ప్రయాణం అది మీరు ఇవ్వగలతే ఎలాంటి సమస్యలు ఉండవు మీరు చేయవలసిన పని ప్రయాణికులు మి కుటుంబ సభ్యులు అనుకుంటే చాలు మి కుటుంబ చాలా సంతోషం గా ఉంట్టుంది మి పిల్లల మాత్రం గొప్పగా చదించాలి అన్నారు ఇంక ఆటో యూనియన్ డ్రైవర్లకు భీమా సౌకర్యం గురించి వివరించారు అలాగే ఆటో యూనియన్ ఆఫీస్ కొరకు 500 గజాల జగను మి ఆధ్వర్యంలో ఇప్పించండి స్థానిక కౌన్సిలర్స్ ను అభ్యర్థించరు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు మారయ్య తో పాటు కౌన్సిలర్స్ ను షాల్వతో సత్కరించారు. మారయ్య ఆటో యూనియన్ లోని అందరిని షాల్వతో సత్కారించి, కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, ఆటో యూనియన్ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

---

# జయాబచ్చన్‌కు సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు...

**న్యూఢిల్లీ, జులై 09(పిసి డబ్ల్యూ న్యూస్):** ఎంపీ జయ బచ్చన్ పార్లమెంటులో చాలా ముఖ్యమైన సమస్యను లేవనెత్తారు, దాని కోసం మేము ఆమె ప్రసంగం క్రింద పునరుత్పత్తి చేసినందుకు ఆమెకు నమస్కరిస్తున్నాము. "సీనియర్ సిటిజన్లను చంపండి. ప్రభుత్వం అందరినీ చంపాలి. 65 ఏళ్ల తర్వాత పౌరులు ఎందుకంటే ఈ దేశ నిర్మాతలపై దృష్టి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. "భారతదేశంలో సీనియర్ పౌరుడిగా ఉండటం నేరమా? భారతదేశంలోని సీనియర్ పౌరులు 70 సంవత్సరాల తర్వాత వైద్య బీమాకు అర్హులు కాదు, వారు ఈ.ఎం.ఐ పై రుణం పొందరు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వలేదు. వారికి ఏ పనీ ఇవ్వరు, అందువల్ల వారు మనుగడ కోసం ఇతరులపై ఆధారపడతారు. వారు పదవీ విరమణ వయస్సు వరకు అంటే 60–65 వరకు అన్ని పన్నులు, బీమా ప్రీమియంలు చెల్లించారు. ఇప్పుడు సీనియర్ పౌరులు అయిన తర్వాత కూడా, వారు అన్ని పన్నులు చెల్లించాలి. భారతదేశంలో సీనియర్ పౌరుల కోసం ఏ పథకం లేదు. రైల్వే/విమాన ప్రయాణంలో 50% తగ్గింపు కూడా నిలిపివేయబడింది. చిత్రం యొక్క మరొక వైపు ఏమిటంటే, రాజకీయాలలో ఉన్న సీనియర్ పౌరులకు ఎమ్మెల్యే, ఎంపీ లేదా మంత్రికి సాధ్యమైన ప్రతి ప్రయోజనం ఇవ్వబడుతుంది మరియు వారికి పెన్షన్లు కూడా లభిస్తాయి. ఇతరులందరికీ (కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు తప్ప) ఒకే విధమైన సౌకర్యాలు ఎందుకు నిరాకరించబడుతున్నాయో అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాను. పిల్లలు తమ గురించి పట్టించుకోకపోతే, వారు ఎక్కడికి వెళ్తారో ఊహించుకోండి. దేశంలోని పెద్దలు ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళితే అది ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుంది. పరిణామాలను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వాన్ని మార్చే శక్తి శ్రీమతికి ఉంది, వారిని పట్టించుకోవద్దు. ప్రభుత్వాన్ని మార్చడానికి వారికి జీవితకాల అనుభవం ఉంది. వారిని బలహీనులుగా భావించవద్దు! వృద్ధుల ప్రయోజనాల కోసం చాలా పథకాలు అవసరం. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తుంది, కానీ పౌరుల గురించి ఎప్పుడూ గుర్తించదు. దీనికి విరుద్ధంగా, బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా సీనియర్ పౌరుల ఆదాయం తగ్గుతోంది. కుటుంబం %ఒ% స్వీయ పోషణ కోసం వారిలో కొందరు తక్కువ పెన్షన్ పొందుతున్నట్లయితే, అది కూడా ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తుంది. కాబట్టి సీనియర్ పౌరులు కొన్ని ప్రయోజనాల కోసం పరిగణించాలి: (1) 60 ఏళ్లు పైబడిన పౌరులందరికీ తప్పనిసరిగా పెన్షన్ ఇవ్వాలి (2) ప్రతి ఒక్కరికీ హోదా ప్రకారం పింఛన్ ఇవ్వాలి (3) రైల్వే, బస్సు %ఒ% విమాన ప్రయాణాలలో రాయితీ. (4) చివరి శ్వాస వరకు అందరికీ బీమా తప్పనిసరిగా ఉండాలి %ఒ% ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలి. (5) సీనియర్ పౌరుల కోర్టు కేసులు ముందస్తు నిర్ణయానికి ప్రాధాన్యత ఇవ్వాలి. (6) అన్ని సౌకర్యాలతో ప్రతి నగరంలో సీనియర్ పౌరుల గృహాలు (7) 10 –15 ఏళ్ల పాత కార్లను రద్దు చేసే నిబంధనను ప్రభుత్వం సవరించాలి. ఈ నిబంధన కేవలం వాణిజ్య వాహనాలకు మాత్రమే వర్తింపజేయాలి. మా కార్లు లోన్‌పై కొనుగోలు చేయబడ్డాయి,మా ఉపయోగాలు 10 సంవత్సరాలలో 40 నుండి 50000 కిమీ మాత్రమే. మా కార్లు కొత్తవాటిలా బాగున్నాయి. మా కార్లు స్క్రాప్ చేయబడితే, మాకు కొత్త కార్లు ఇవ్వాలి. దీనిని అన్ని సోషల్ మీడియాలో షేర్ చేయాలని నేను సీనియర్ పౌరులు మరియు యువత అందరినీ అభ్యర్థిస్తున్నాను. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" అంటూ అన్నివేళలా చిత్తశుద్ధితో మాట్లాడే ఈ ప్రభుత్వం జాతి నిర్మాణంలో తమవంతు కృషి చేసి ఇప్పుడు అత్యున్నత స్థాయికి చేరుకున్న వారి అభ్యున్నతికి కొంతైనా కృషి చేస్తుందని ఆశిద్దాం." దయచేసి మీ స్నేహితులు, సీనియర్ పౌరులు మరియు శ్రేయోభిలాషులతో భాగస్వామ్యం చేయండి.

